News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :343 | ఖమ్మం | ఆదివారం జనవరి 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వైద్య విభూషణుడు

- డాక్టర్ నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్
- నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్
- మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ
- మొత్తం 139 మందికి ప్రకటించిన కేంద్రం
- ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ
- తెలంగాణ నుంచి ఇద్దరికి.. ఏపీ నుంచి ఐదుగురికి..
- దేశవ్యాప్తంగా 30 మంది అ'సామాన్యులకూ' దక్కిన గౌరవం



కేంద్ర ప్రభుత్వం.. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 139 మందికి పద్మ పురస్కారాలను ప్రకటించింది. కళలు, సామాజిక సేవ, ప్రజా సంబంధాలు, శాస్త్ర–సాంకేతికం, వాణిజ్యం–పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం– విద్య, క్రీడలు, సివిల్ సర్వీస్ రంగాల నుంచి ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. వారిలో ఏడు తెలుగు వారికి దక్కాయి. ఇందులో తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదుగురు ఉన్నారు. వారితోపాటు దేశవ్యాప్తంగా 30 మంది అసామాన్యులకూ ఈ గౌరవం దక్కింది.

వివరాలు 2లో..



# హైడ్రా కొరడా!

### రోడ్డుకు అడ్డంగా 4 కి.మీ ప్రహరీ

నారపల్లి నల్ల మల్లారెడ్డి నిర్వాకం
స్థానికుల ఫిర్యాదుతో కూల్చేసిన హైడ్రా
హైడ్రాకు అండగా స్థానికుల ఫ్లెక్సీలు
అధికారులతో ఎన్ఎంఆర్ సంస్థల సిబ్బంది వాగ్వాదం

వివరాలు 2లో..



### నల్ల మల్లారెడ్డి మాఫియా డాన్ లా నియంత్రిస్తున్నాడు

- 200 ఎకరాల లే ఔట్ చుట్టూ ఎత్తైన ప్రహరీ
- రోడ్లు, డ్రైనేజీల కోసం రూ. 10 కోట్ల వసూలు
- ప్లాట్లు అమ్మాలనుకునే వాళ్లను కంట్రోల్ చేస్తుండు
- నారపల్లిలో కూల్చివేతలపై రంగనాథ్ క్లారిటీ


## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం



- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము
- ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య
- భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం గర్వకారణమన్న రాష్ట్రపతి

వివరాలు 2లో..

## అమెజాన్ కు పవన్ కళ్యాణ్ వార్నింగ్.. గిఫ్ట్ కార్డులపై సంచలన కామెంట్స్..




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెజాన్ సంస్థ గిఫ్ట్ కార్డుల పేరిట ప్రజల సొమ్ము దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన తన సిబ్బంది సైతం ఈ దోపిడీకి గురయ్యారని అన్నారు. ఒక సంవత్సరం గడువుతో కస్టమర్లకు గిఫ్ట్ కార్డులు

వివరాలు 2లో..

## మోదీ ఫొటో లేకుంటే ఉచిత బియ్యం ఎందుకివ్వాలి?



- కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఎలా? అని ప్రశ్న
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందని ధీమా
- కరీంనగర్ కోసం తాను ఎంతో కష్టపడ్డానన్న బండి సంజయ్

కొత్త రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్రమోదీ ఫొటో లేకుంటే ఉచిత బియ్యం ఎందుకు ఇవ్వాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...

వివరాలు 2లో..

# పథకాల పండగ నేడే

నాలుగు పథకాలను తొలుత 606 గ్రామాల్లో ప్రారంభిస్తాం. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రమంతటా అమలు చేస్తాం. ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌ఛార్జి మంత్రులు ఎంపిక చేసిన గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారు. సీఎం రేవంత్ రెడ్డి

- 606 గ్రామాల్లో లాంఛనంగా నాలుగు స్కీంలకు శ్రీకారం
- రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు అమలు
- చంద్రవంచలో పాల్గొననున్న సీఎం
- మంత్రులు, అధికారులతో జరిగిన సమీక్షలో నిర్ణయం

రాష్ట్రంలో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

వివరాలు 2లో..



### విజయసాయిరెడ్డిపై నిప్పులు

## చెరిగిన షర్మిల



- రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా
- తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్
- నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ

వివరాలు 2లో..

## అలాంటి చిత్రాలకు తప్పకుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది



- అర్థవంతమైన కథలతో వచ్చే చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్న మంత్రి
- కథాబలం ఉన్న మూవీలపై ఇండస్ట్రీ దృష్టిసారిస్తే బాగుంటుందని సూచన
- 'లవ్ యువర్ ఫాదర్' చిత్ర టీజర్‌ను విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి
- 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై ప్రశంసలు

వివరాలు 2లో..

## జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని నాపై ఒత్తిడి చేశారు



- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారన్న విజయసాయి
- లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వెల్లడి
- తన రాజీనామాతో కూటమికే లాభమని వ్యాఖ్య
- వివేకా చనిపోయాడని తనకు ఒక వ్యక్తి ఫోన్ చేసి చెప్పాడన్న విజయసాయిరెడ్డి
- అవినాశ్ కు ఫోన్ చేస్తే.. పక్కనున్న మరో వ్యక్తికి ఇచ్చారని వెల్లడి
- వివేకా గుండెపోటుతో చనిపోయారని పక్కనున్న వ్యక్తి చెప్పారన్న విజయసాయి

వివరాలు 2లో..

# 20 మందికి కిడ్నీలు మార్పిడి చేసి 12 కోట్లు వసూలు చేశారు

హైదరాబాద్ సరూర్ నగర్ కిడ్నీ రాకెట్ కేసులో 9 మందిని అరెస్ట్ చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.మరి కొంత మందిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ముఠా సభ్యులు ఇప్పటి వరకు 20 మందికి కిడ్నీలు మార్పిడి చేశారని తెలిపారు. ఒక్కొక్కరి నుంచి రూ. 60 లక్షల చొప్పును మొత్తం రూ.12 కోట్ల వరకు వసూలు చేశారని చెప్పారు సీపీ.2023 నుంచి హైదరాబాద్ లో

వివరాలు 2లో..




## జగన్ రెడ్డి, విజయసాయి కలిసి ఆడుతున్న డ్రామా ఇది

- ఎక్స్ వేదికగా విజయసాయిపై మండిపడ్డ బుద్దా వెంకన్న
- చంద్రబాబుతో విభేదాలు లేవంటే ప్రజలు నమ్మేంత పిచ్చోళ్లు కాదన్న బుద్దా
- కేసులు పక్కదారి పట్టించడానికి ఆడుతున్న నాటకంగా అభివర్ణించిన బుద్దా

వివరాలు 2లో..



# హైడ్రా కొరడా..!

హైడ్రా కొరడా ఝుళిపించింది. రోడ్డుకు అడ్డంగా నల్లమల్లారెడ్డి వి ద్యాసంస్థల అధినేత నిర్మించిన ఎత్తైన ప్రహరీ గోడను స్థానికుల ఫిర్యాదుతో కూల్చివేసింది. దీంతో ఆ ప్రాంతంలో హైటెన్షన్ నెలకొంది. మేడ్చల్ మా ల్కాజిగిరి జిల్లా పోచారం మున్సి పాలిటీ పరిధిలోని నారపల్లి దివ్యానగర్లో ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మించారని స్థానికుల నుంచి ఫిర్యాదు వచ్చింది. దీంతో ఈ నెల 12న హైడ్రా కమిషనర్ రంగనాథ్ దివ్యానగర్ లే అవుట్ను పరిశీలించారు. అక్రమ కట్టడాల నిర్మాణంపై ఆరా తీశారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మించారని గుర్తించారు. ఇక్కడి లేఅవుట్ రహదా రికి అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలను సిబ్బంది కూల్చివేశారు. నాలుగు కిలోమీట ర్ల కాంపౌండ్ వాల్ను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. ఈ క్రమంలో కాలేజీ సిబ్బంది కూల్చివేతలు ఆపాలని కోరుతూ ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

**నల్ల మల్లారెడ్డి మాఫియా డాన్ లా నియంత్రిస్తున్నాడు**

నల్లమల్లారెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వాళ్లు కబ్జా చేసి కాంపౌండ్ నిర్మించినట్లు పిర్యాదులు వచ్చాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. దీప్తి శ్రీనగర్ లో 200 ఎకరాల లే అవుట్ ను నల్ల మల్లారెడ్డి డెవలప్ చేశారని చెప్పారు. 2,200 ప్లాట్లను సింగరేణి ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారని అన్నారు. ఒప్పందం ప్రకారం ఆయన డ్రైనేజీ, రోడ్లు ఏర్పాటు చయాల్సి ఉందని కానీ ఇందుకోసం అదనంగా రూ. 10 కోట్లు వసూలు చేశారని చెప్పారు. సెక్యూరిటీ పేరుతో 200 ఎకరాల లే అవుట్ చుట్టూ ఎత్తైన కాంపౌండ్ వాల్ ను నిర్మించారని అన్నారు.

ఈ లేఅవుట్ కు కేవలం ఎంట్రీ, ఎగ్జిట్ లను మాత్రమే ఇచ్చారని చెప్పారు. ఈ ప్రాంతాన్ని మాఫియా డాన్ లాగా నల్ల మల్లా రెడ్డి నియంత్రిస్తున్నారని హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారని చెప్పారు. కాంపౌండ్ హాల్ నిర్మాణానికి సంబంధిత అధికారి నుంచి అనుమతి తీసుకోలేదని చెప్పారు. ఈ 4 కి.మీ కాంపౌండ్ వాల్ కారణంగా పొరుగు కాలనీలు, గ్రామాలు రోడ్లకు వెళ్లే మార్గం తెగిపోయిందని చెప్పారు. హైడ్రా అన్ని చట్టపరమైన నిబంధనలను అనుసరించి కూల్చివేతలు చేసిందని రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు.

# పథకాల పండగ నేడే

- మొదటి పేజి తరువాయి

పథకాలను ప్రారంభిస్తోంది. హైదరాబాద్ నగరం మినహా మిగిలిన 606 మండలాల్లోని ఒక్కో గ్రామంలో నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులందరికీ సాయం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు పథకాల పండగ ప్రారంభోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం 2.30 వరకు సాయం పంపిణీ జరుగుతుంది. నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రారంభించనున్నారు. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నాలుగు పథకాల అమలుపై సీఎం అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, పౌరసరఫరాలు, గృహ నిర్మాణశాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రులు సచివాలయంలో సమావేశ వివరాలను, పథకాల అమలు గురించి వెల్లడించారు.

**మార్చి వరకు గుర్తింపు ప్రక్రియ: భట్టి**

"రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలు లాంఛనంగా ప్రారంభించబోతున్నాం. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో నూరుశాతం అమలుచేస్తాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా.. భూమిలేని నిరుపేదలై, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లభిస్తుంది. గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున ఆదివారం నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది" అని భట్టి పేర్కొన్నారు.

**రేషన్ కార్డుదారులందరికీ ఇకపై సన్నబియ్యం: ఉత్తమ్**

"దేశచరిత్రలో ఇదో ప్రత్యేక సందర్భం. ఒకేసారి ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం మొదటిసారి. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దు. సామాజిక ఆర్థిక సర్వేలు, ప్రజాపాలన, ప్రజావాణి లేదా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరినీ పరిగణనలోకి తీసుకున్నాం. జాబితాలో లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. కార్డుల జారీ ప్రక్రియ ముగిశాక.. అన్ని పేద కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని ఉత్తమ్ వెల్లడించారు.

**రైతు సంక్షేమమే ధ్యేయం: తుమ్మల**

"దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుభరోసా కోసం రూ.7,625 కోట్లు ఇచ్చాం. రూ.22,000 కోట్లతో రుణమాఫీ అమలు చేశాం. ఇవిగాక బోనస్, మద్దతు ధరల పంట ఉత్పత్తుల కొనుగోలు తదితరాలకు భారీగా నిధులు వెచ్చిస్తున్నాం. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12,000 సాయం చేయబోతున్నాం" అని తుమ్మల చెప్పారు.

**అనర్హులకు ఇళ్లు వస్తే రద్దుకు వెనుకాడం: పొంగులేటి**

"రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండకపోయినా ఇచ్చినమాట ప్రకారం నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నాం. ప్రతి అంశాన్నీ ప్రజల ముందే చర్చించి నిర్ణయాలు తీసుకునే అలవాటు ఈ ప్రభుత్వానిది. అందుకే గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. గ్రామసభల్లో కొన్ని రాజకీయపార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని కుట్రలు చేశాయి. అర్హులైన పేదలెవ్వరూ అభద్రతకు గురికావద్దు. భారాస ఎంత గింజుకున్నా చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తాం. ఎలాంటి పైరవీలు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. ఇవి అనర్హులకు వచ్చినట్లు తేలితే రద్దు చేయడానికి వెనుకాడం" అని పొంగులేటి తెలిపారు.

# వైద్య విభూషణుడు

- మొదటి పేజి తరువాయిది

వారందరికీ ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. వారికి అవార్డులివ్వడం గర్వకారణమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత జీర్ణకోశ వ్యాధుల నిపుణుడు (గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు) దువ్వూరి నాగేశ్వరరెడ్డికి దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ దక్కింది. 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తి చేసుకున్న ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్, ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో పేరు పొందిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

**తెలంగాణ, ఏపీ నుంచి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన వారు**

ఏపీలో కళారంగం నుంచి మాడుగుల నాగఫణి శర్మ, మిర్యాల అప్పారావు (మరణానంతరం), సాహిత్యం, విద్యారంగం నుంచి కేవెల్ కృష్ణ, వాదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖిలను పద్మశ్రీ పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది. డి.నాగేశ్వరరెడ్డి, మంద కృష్ణ మాదిగలకు తెలంగాణ నుంచి పురస్కారాలు దక్కాయి. మిగిలిన వారికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చాయి. బాలకృష్ణ నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గానూ, మూడు దఫాలుగా ఎమ్మెల్యేగానూ సేవలందిస్తున్నారు.

పద్మభూషణ్‌జి

**మాజీ సీజేఐకి పద్మ విభూషణ్**

గుజరాత్ నుంచి కుముదిని రజినీకాంత్ లఖియా, కర్ణాటక నుంచి లక్ష్మీనారాయణ సుబ్రమణ్యం, కేరళ నుంచి ఎంటీ వాసుదేవన్ నాయర్, జపాన్ నుంచి సుజుకీ మోటార్స్ వ్యవస్థాపకుడు ఒసాము సుజుకీ, బిహార్ నుంచి శారదా సిన్హాలు పద్మ విభూషణ్‌కు ఎంపికయ్యారు. వీరిలో చివరి ముగ్గురికి మరణానంతరం పురస్కారాలు లభించాయి. లక్ష్మీనారాయణ సుబ్రమణ్యం బహుభాషా గాయని కవితా కృష్ణమూర్తి భర్త. పద్మ భూషణ్ పురస్కారం దక్కించుకున్న వారిలో సాహిత్యం, విద్య, జర్నలిజం విభాగం నుంచి కర్ణాటకకు చెందిన ఎ.సూర్య ప్రకాశ్ ఉన్నారు. ఆయన గతంలో ఈనాడు దిల్లీ బ్యూరో చీఫ్‌గా పని చేశారు. ప్రసార భారతి ఛైర్మన్‌గానూ సేవలందించారు. కర్ణాటక నుంచి ప్రముఖ సినీ నటుడు అనంత్ నాగ్, మహారాష్ట్ర నుంచి ప్రముఖ దర్శకుడు శేఖర్ కపూర్, తమిళనాడు నుంచి బహుభాషా నటి శోభనా చంద్ర కుమార్, బహుభాషా నటుడు అజిత్ కుమార్‌లు పద్మ భూషణ్ పురస్కారాలకు ఎంపికయ్యారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మనోహర్ జోషీ, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోదీ, గజల్ గాయకుడు పంకజ్ ఉధాస్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి మాజీ సభ్యుడు బిబేక్ దెబ్రాయ్‌లకు మరణానంతరం పద్మ భూషణ్ ప్రకటించారు.

ప్రజా సంబంధాల విభాగంలో దిల్లీ నుంచి సీఎస్ వైద్యనాథన్‌కు పద్మశ్రీ పురస్కారం దక్కింది. ఆయన కృష్ణా ట్రైబ్యునల్‌లో తెలంగాణ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. గోవా స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన 100 ఏళ్ల లిబియా లోబో సర్దేశాయ్‌కు పద్మశ్రీ దక్కింది.

వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు ఈ పురస్కారాలను అందజేస్తారు.

పురస్కారాలకు ఎంపికైన వారిలో 23 మంది మహిళలు, 10 మంది విదేశీయులు/ప్రవాస భారతీయులు/ఓసీఐలు ఉన్నారు. మొత్తం 13 మందికి మరణానంతరం పద్మ పురస్కారాలు దక్కాయి.

# జగన్ రెడ్డి, విజయసాయి కలిసి ఆడుతున్న డ్రామా ఇది

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. విజయసాయి రాజీనామా అంశంపై ఇటు అధికార టీడీపీ, అటు ప్రతిపక్ష వైసీపీ నేతలు స్పందిస్తున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాపై టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పందిస్తూ ఇది జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి కలిసి ఆడుతున్న డ్రామాగా అభివర్ణించారు. జగన్ కు తెలిసే అంతా జరుగుతుందన్నారు. వీళ్లిద్దరి కేసులు పక్కదారి పట్టించడానికి ఆడుతున్న నాటకం ఇదంతా అని ఎక్స్ వేదికగా విమర్శించారు. చంద్రబాబుతో తనకు వ్యక్తిగత విభేదాలు లేవు అని విజయసాయి అంటే నమ్మేంత పిచ్చోళ్లు ప్రజలు కాదని అన్నారు. చంద్రబాబును విజయసాయి అన్న ప్రతి మాట తమకు ఇంకా గుర్తుందని అన్నారు. చేసినవి అన్నీ చేసి ఈ రోజు రాజీనామా చేసి వెళ్లిపోతా అంటే కుదరదన్నారు. మీరు చేసిన భూకబ్జాలు, దోపిడీలు ఉత్తరాంధ్రలో నువ్వు చేసిన అరాచకాలు ప్రతి దానికి లెక్క తేలాలన్నారు. విజయసాయిరెడ్డికి దేశం విడిచి వెళ్లడానికి సీబీఐ అనుమతి ఇవ్వకూడదని బుద్దా విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుని, ఆయన కుటుంబ సభ్యులను విజయసాయిరెడ్డి అన్న మాటలు ఎవరు మర్చిపోయినా నేను మరచిపోనని బుద్దా వెంకన్న అన్నారు. విజయసాయి ఎన్ని నాటకాలు ఆడినా ఎవరు క్షమించినా తాను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని నాపై ఒత్తిడి చేశారు

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ కు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విజయసాయి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని తనపై ఎంతోమంది ఒత్తిడి చేశారని విజయసాయి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని చెప్పారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సీఐడీ తనను విచారణకు పిలవలేదని తెలిపారు.తన రాజీనామాతో కూటమికే లాభమని చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్ లో ఒక అపార్ట్ మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బీజేపీ ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు.

**వైఎస్ వివేకా గుండెపోటుతో చనిపోయారని ఎందుకు చెప్పానంటే..: విజయసాయిరెడ్డి**

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైతే... గుండెపోటుతో చనిపోయారని మీరెందుకు అబద్ధం చెప్పారని విజయసాయిని మీడియా ప్రశ్నించింది. దీనిపై విజయసాయి స్పందిస్తూ... వివేకా చనిపోయినట్టు ఒక వ్యక్తి తనకు ఫోన్ చేసి చెప్పాడని... వెంటనే తాను కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి ఫోన్ చేశానని తెలిపారు. అవినాశ్ రెడ్డి పక్కన ఉన్న మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని... వివేకా గుండెపోటుతో చనిపోయారని సదరు వ్యక్తి తనకు చెప్పారని... అదే సమాచారాన్ని తాను మీడియాకు తెలియజేశానని విజయసాయి తెలిపారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని అవినాశ్ రెడ్డి మీకు చెప్పారా? అని ప్రశ్నించగా... ఈ విషయంపై గుచ్చిగుచ్చి అడగొద్దని కోరారు. తాను అవినాశ్ కు ఫోన్ చేసిన మాట నిజమని... అవినాశ్ పక్కనున్న వ్యక్తికి ఫోన్ ఇచ్చిన విషయం కూడా వాస్తవమని తెలిపారు. అవినాశ్ పక్కనున్న వ్యక్తి చెప్పిందే తాను మీడియాకు తెలిపానని అన్నారు.

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

## మోదీ ఫొటో లేకుంటే ఉచిత బియ్యం ఎందుకివ్వాలి?

- మొదటి పేజి తరువాయి

పీఎం ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడతామంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ బీఆర్ఎస్ నేతలు తనను పిలవలేదన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు తాను నిధులుతీసుకువస్తే... బీఆర్ఎస్ వాళ్లు పనులు ప్రారంభించారని విమర్శించారు. కరీంనగర్ కోసం తాను ఎంత కష్టపడినప్పటికీ ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవలేదని ఆరోపించారు.మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్నారు. ఈ విషయం ప్రజలకు కూడా అర్థమైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

## అలాంటి చిత్రాలకు తప్పకుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది

ఆదర్శవంతమైన, అర్థవంతమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే చిత్రాలకు తప్ప కుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుం దని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారీ బడ్జెట్‌తో సినిమా లు తీశామని, టికెట్ల ధరలు పెంచాలంటూ, అదనపు షోలకు అనుమతి ఇవ్వాలని కాకుండా కథాబలం ఉన్న మూవీల పై ఇండస్ట్రీ ద ృష్టిసారిస్తే బాగుంటుందని తెలిపారు. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్‌పీ చరణ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'లవ్ యువర్ ఫాదర్' చిత్ర టీజర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక నిర్మాతలను అభినందించారు. అలాగే సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై మంత్రి ప్రశంసలు కురిపించారు. చిన్న సినిమాగా విడుదలై భారీ చిత్రాలతో సమానంగా కలెక్షన్స్ రాబట్టిందని కొనియాడారు.

## 20 మందికి కిడ్నీలు మార్పిడి చేసి 12 కోట్లు వసూలు చేశారు

- మొదటి పేజి తరువాయి

అక్రమంగా కిడ్నీ మార్పిడి దందా చేస్తోంది డాక్టర్ అవినాష్ గ్యాంగ్. 2022లో డాక్టర్ సుమంత్ సరూర్ నగర్ లో అలకనంద ఆసుపత్రి పెట్టాడు. డాక్టర్ అవినాష్ సర్జరీ చేశారు.. బయట నుంచి డాక్టర్స్ ని తెచ్చి ఆపరేషన్స్ చేస్తున్నారు. అవినాష్.. జనతా,అరుణ ఆసుపత్రిలో గతంలో చేశారు. చైనాలో ఎంబీబీఎస్ చదివి వచ్చిన డాక్టర్ అవినాష్ ఈ ముఠాలో కీలకంగా ఉన్నాడు. ఆర్థిక నష్టాల్లో ఉన్న అవినాష్ కిడ్నీ మార్పిడి దందాకు దిగాడు. నస్రీమ్ భాను, ఫిర్దోస్, డోనర్స్..రాజశేఖర్, ప్రభ ఇద్దరు రెసివర్స్ ఉన్నారు. ఆసుపత్రి తనిఖీ చేసిన సమయంలో నలుగురిని అరెస్ట్ చేశాం. డాక్టర్స్ అవినాష్, సుమంత్ లు.. ప్రవీణ్ , మిశ్రా, గోపి, మెడికల్ అసిస్టెంట్స్ రవీందర్, హరీష్ సాయిలు 9మందిని అరెస్ట్ చేసాం. ఇప్పటివరకు ఆరుగురు పరారీలో ఉన్నారు. ఇతర రాష్ట్రాల డాక్టర్లు కూడా ఉన్నారు. త్వరలోనే వాళ్లను పట్టుకుంటాం. అని సుధీర్ బాబు మీడియాకు తెలిపారు.

## అమెజాన్ కు పవన్ కళ్యాణ్ వార్నింగ్.. గిఫ్ట్ కార్డులపై సంచలన కామెంట్స్..

- మొదటి పేజి తరువాయి

ఇచ్చిన అమెజాన్.. గడువు తీరాక కస్టమర్లు గిఫ్ట్ కార్డులు వాడుకునే వీలు లేకుండా డార్మాంట్ అకౌంట్స్ కి కన్వర్ట్ చేసిందని మండిపడ్డారు పవన్.295 మిలియన్ మందికి పైగా ఈ కామర్స్ యూజర్లు ఉన్న ఇండియాలో సుమారు ఒక మిలియన్ కి పైగా యూజర్లు అమెజాన్ గిఫ్ట్ కార్డులు కొన్నారని అన్నారు పవన్. ఆర్బీఐ ప్రీపెయిడ్ పేమెంట్స్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం.. పీపీఐలు కనీసం ఒక ఏడాది గడువుతో ఉండాలని.. గడువు తీరాక ఇనాక్టివ్ గా ఉన్న అకౌంట్లను కస్టమర్లకు ముందస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతనే డీయాక్టివేట్ చేయాలని అన్నారు పవన్.అకౌంట్ డీయాక్టివేట్ చేసాక సదరు సొమ్మును కస్టమర్ అకౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలన్న ఆర్బీఐ నిబంధనను గుర్తు చేసిన పవన్.. ఈ కామర్స్ సంస్థలు ఇలాంటి అంశాల్లో పారదర్శకత పాటించాలని అన్నారు. కస్టమర్లను అనవసర నష్టాల నుంచి రక్షించాలని ఈ కామర్స్ సంస్థలను ట్వీట్ ద్వారా కోరారు పవన్ కళ్యాణ్.

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

:రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు.

## 5 లక్షల అంచనా తో గ్రావెల్ రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం పలికిన గొట్టేళ్ల చిన్న రాజుపేట గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,** పినపాక మండలం మల్లారం గ్రామ పంచాయితీ పరిధిలోని గొట్టెల గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చిన్న రాజుపేట గ్రామం వరకు 05 లక్షల అంచనా తో నూతన గ్రావెల్ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి గ్రావెల్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం గొట్టెల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పాయం మాట్లాడుతూ చిన్న రాజుపేట గ్రామ ప్రజలు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని 5 లక్షలు నిధులు మంజూరు చేసి గ్రావెల్ రోడ్లు ను ఏపించడం జరిగిందని శనివారం నుంచి గ్రామ ప్రజలకు సురక్షితంగా ప్రయాణించ వచ్చని రానున్న రోజులలో గొట్టెల నుంచి చిన్న రాజుపేట వరకు బీటీ రోడ్లు వేపిస్తానని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ యొక్క కార్యక్రమానికి పినపాక ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసురావు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేజీహెచ్ ఏడీగా సుమతి బాధ్యతల స్వీకరణ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 25 :** కింగ్ జార్జి ఆసుపత్రి పరిపాలన విభాగానికి సంబంధించి అసిస్టెంట్ డైరెక్టర్గా సుమతి శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ డిఎంహెచ్వొకార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహించిన సుమతి తాజాగా ఆమెకు పదోన్నతి కల్పించడంతో కేజీహెచ్ ఎడిగా నియమితులైయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి సూపరిండింటెంట్ డాక్టర్ పి.శివానంద ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టు అందజేశారు. ఈ సందర్భంగానే ఆమెను కార్యాలయ పరిపాలన విభాగానికి సంబంధించి ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో మంగరాజు, ఎంఆర్వో పిఎం జవహర్లాల్, మేనేజర్ సత్యనారాయణ, అకౌటెంట్ వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్లు, మహిళా ఉద్యోగులు, ఇతర క్యాడర్ ఉద్యోగులు నూతన ఎడిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగానే నూతన ఎడీ సుమతి మాట్లాడుతూ ఆసుపత్రి సూపరిం డింటెంట్ శివానంద ఆదేశాల మేరకు ఆయన సూచనలు, సలహాలను పాటిస్తూ ఆసుపత్రిలో ప్రతి ఉద్యోగికి ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా సేవలందిస్తామన్నారు.

## రిజర్వాయర్లో పడి విద్యార్థి దుర్మరణం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 25 :** సరదాగా తోటి స్నేహితులతో ఈత కోసం వెళ్లి మండలం లోని గంభీరం రిజర్వాయర్లో పడి ఓ ఇంజనీరింగ్ విద్యార్థి శుక్రవారం దుర్మరణం చెందాడు. స్థానిక పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా చీపురుపల్లి దరి కందిక కు చెందిన మీసాల నాని(20) గాయత్రి ఇంజనీరింగ్ కాలేజ్లో సివిల్ ఇంజనీర్ మూడవ సంవత్సరం చదువు తున్నాడు. కొమ్మాది వద్ద హాస్టల్లో ఉంటున్నాడు. ఇది ఇలా ఉండగా శుక్రవారం నాని తన స్నేహితులు ఆరుగురుతో కలిసి గంభీరం రిజర్వాయర్ దగ్గరకు వెళ్లారు. ఈ క్రమంలో సరదాగా ఈత కొట్టేందుకు రిజర్వాయర్లో దిగాడు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా నాని మునిగిపోవడంతో తోటి స్నేహితులు కాపాడండి అంటూ కేకలు వేశారు. సంఘటన స్థలానికి, గ్రామస్తులు, ఓఎస్ జి ఫౌండేషన్ సభ్యులు కాపాడే ప్రయత్నం! చేసిఐ అప్పటికే మునిగిపోయాడు. ఆనందపురం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి,పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ, సీహెచ్, వాసు నాయుడు ఆధ్వర్యంలో హెచ్ సి వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తోటి స్నేహి తులతో సరదాగా ఈత కోసం వెళ్లి ఇంజనీరింగ్ విద్యార్థి నాని ఈ విధంగా మృతి చెందడంతో కుటు ంబ సభ్యులు, తోటి స్నేహితులు కన్నీరు మున్నేరుగా రోదిస్తున్నారు. ఎదిగొచ్చిన కుమారుడు ఈ విధంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలు బాదుకుంటూ ఏడవడం వారిని ఆపడం ఎవరి తరం కాలేదు. ఇక్కడ ఎంతోమంది విద్యార్థులు మృత్యు వాత పడుతున్నా చర్యలు శూన్యం. గంభీరం రిజర్వాయరకు విద్యార్థులు ఈత కోసం మని వచ్చి అనేకమంది ముత్యువాత పడుతున్నప్పటికీ వీటిని అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ఏవని పలువురు విమర్శిస్తున్నారు.. గత ఏడాది లో రెండు మూడు రోజుల వ్యవధిలోనే ఇక్కడ ఇద్దరు విద్యార్థులు మృతి చెండడం జరిగిందని పలువురు చెబుతున్నారు. ఈ రిజర్వాయర్ జీవీఎంసీల పరిధిలో ఉందని ఇప్పటికైనా ఇక్కడ సెక్యూరిటీ గార్డ్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# 205 కిలోల గంజాయి పట్టివేత

- కారు, సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 25 :** అక్రమంగా తరలిస్తున్న 205 కిలోల గంజాయిని నర్సీపట్నం రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి కారు, నాలుగు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్పి తుహిన్ సిన్హా ఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సి.ఐ ఎల్.రేవతమ్మ, నర్సీపట్నం రూరల్ ఎస్.ఐ పి.రాజారావు, గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎం.రామారావు, నర్సీపట్నం శివారు నెల్లిమెట్ట, సాధుపాకలు వద్ద వాహన తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో టీవీ9 స్టిక్కర్, ఫేక్ కారు నెంబర్తో చింతపల్లి వైపు నుండి నర్సీపట్నం వైపు వస్తున్న వాహనాలను పోలీస్ సిబ్బంది ఆపారు. అందులో ఉన్న నిందితులు అజిత్ తంగరాజన్, అమల్ సురేష్, మర్రి సత్తిబాబు పారిపోతుండగా పోలీస్ సిబ్బంది. పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్టు



ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. ఈ కేసులో సమాచారం సేకరించి గంజాయి పట్టుకున్న సిబ్బందిని నర్సీపట్నం సబ్ డివిజన్ డి.ఎస్.పి. పోతురెడ్డి శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్. రేవతమ్మ, నర్సీపట్నం రూరల్ ఎస్.ఐ.రాజారావు, గొలుగొండ ఎస్.ఐ. రామారావు, సిబ్బందిని అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించి ప్రశంసా పత్రం, నగదు రివార్డులను అందించారు.

## ఐటీడీఏ పీవో రాహుల్ కు స్పెషల్ అవార్డ్.

గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ.




**కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,** భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పెషల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు.

2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ని ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ ఐఏఎస్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం, పోలంపల్లిలో




**జనవరి 25 ( సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పోలంపల్లి గ్రామంలో బి ఎల్ ఓ కొండి మమత ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 25,01,2025 శనివారం నాడు పోలంపల్లిలో సుశీల అవగాహన నిర్వహించడం జరిగింది. ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచేందుకు భారత ఎన్నికల సంఘం 2011 జనవరి 25నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తూ వస్తోంది. 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పడిన నేపథ్యంలో అందుకు గుర్తుగా జనవరి 25 ను జరుపుకోవడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో, అంగన్ వాడీ టీచర్, మమత గ్రామ కార్యదర్శి, స్రవంతి, మాజీ ఉప సర్పంచ్ రాములు, వాటర్ మేన్ సత్తయ్య స్వామి, గ్రామ ప్రజలు రాములు, కిషన్, యాదమ్మ లక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

## జనవరి 28న ఖమ్మం లో జరిగే పి డి ఎస్ యుల ఐక్యత సభను విద్యార్థులు విజయవంతం చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జనవరి 25,** జనవరి 28 న ఖమ్మం లో జరుగు రెండు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ల ఐక్యత సభను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో హిందుత్వ, బ్రాహ్మణ, పార్లమెటరీ ఫ్యాసిజం అన్ని రంగాల్లో ముద్దుకు వస్తుందని నేడు విద్యారంగం లో కుడా దిని ప్రభావం మొదలైందని. విభజించు పాలించు అనే సిద్ధాంతంతో విద్యాలయాల్లో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మతోన్మాదాన్ని, కుల ఉన్మాదాన్ని రగిలిస్తూ సమాజాన్ని కులాలుగా, మతాలు విడగొడుతూ పాలన సాగిస్తుంది.

రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగాన్ని విస్మర్శిస్తూ, గురుకులాల్లో రోజుకో విద్యార్థి పిట్టలోలె రాలిపోతున్న. స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్మెంట్స్ రాకుండా ఎందరో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్న కనీస పట్టింపు లేకుండా నియంత పాలన కొనసాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటీ ప్రత్యేకమైన పరిస్థితుల్లో శాస్త్రీయ విద్య ధ్యేయంగా, సమ సమాజ స్థాపన లక్ష్యంగా,రాష్ట్రంలో ఒకే ఎజెండాతో పని చేస్తున్న రెండు పి.డి.ఎస్.యు ల కలయిక విద్యార్థి లోకం కోరుకుంటుందని.గత పది సంవత్సరాలుగా వేరు వేరు నిర్మాణంలో ఉన్న పీ.డి.ఎస్.యు జనవరి 28 తారీకున ఖమ్మం నగరంలో జరిగే ఐక్యత సభలో ఒకే నిర్మాణంలోకి రాబోతుందని. ప్రగతిశీల భావాలు కలిగిన బలమైన విప్లవ విద్యార్థి సంఘంగా పనిచేస్తున్న పి డి ఎస్ యు లా కలయికకు ఎంతో ప్రాధాన్యత సంతరించు కుందని. ఈ కలయికకు విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు మహేష్, నవీన్, ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద భారీ ధర్నా.

- గూడూరు హరికుమారి ని కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపాలి.
- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్య నారాయణ

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనవరి 25,** సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ప్రెసిడెంట్ మంజుషని సఫిల్ గూడ, సీతారాం నగర్, ఆర్తి ఎన్క్లేవ్ లో నివాసం ఉంటున్న గూడూరు హరి కుమారి, అదే ఆర్తి ఎన్ క్లేవ్ లో నివాసం ఉంటున్న మంజుషని దళిత మహిళ కావడంతో కులం పేరుతో దూషిస్తూ, మానసికంగా వేధిస్తున్నది. గూడూరు హరి కుమారి పై గతంలో నేరేడ్మట్ పోలీస్ స్టేషన్లో సిఐకి, ఆ పరిధిలో గల ఏ సి పి వారికి కంప్లైంట్ ఇచ్చారు. వారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ , బైండోవర్ చేసినప్పటికీ, మూడు ఎఫ్ఐఆర్ కేసులు, పిటీ కేసులు పెట్టినప్పటికీ ఆమెలో మార్పు రాకపోగా మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూషని ఈ మధ్యనే చంపాలని ప్రయత్నం చేయడం కూడా జరిగింది. కరెంటు పాస్ చేసి చంపాలని ప్రయత్నం చేయడం, దారిలో వేడి నీళ్లు పోయడం, సర్ఫు నీళ్లు పోయడం, అడ్డంగా



నుంచుని కొట్టడం, తిట్టడం, భయంకరంగా కులం పేరుతో దూషిస్తూ చిత్రహింసలకు గురి చేయడంతో మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూష ప్రాణ భయంతో వణికి పోతున్నారు. కావున పోలీస్ డిపార్ట్మెంట్, రాష్ట్ర సీఎం, మంత్రులు, జడ్జి, జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు స్పందించి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. గూడూరు హరి కుమారిని తక్షణమే పోలీస్ డిపార్ట్మెంట్ స్పందించి, కస్టడీలోకి తీసుకొని, రిమాండ్కు పంపించి కంచర్ల మంజూషకి న్యాయం చేయగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో సింగరాజు శ్యామల, భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత, వేముల స్వరూప, మైల సురేఖ, యాసమ్ ఈశ్వరమ్మ, నాగ బత్తుల మంగాదేవి, కొత్తపల్లి శారదా, గైని లక్ష్మీబాయి, దమ్మక్క, రాజేశ్వరి, లక్ష్మీ, రేఖ, రేణుక, శ్రీలత, స్నేహ, శిరోమణి, నిర్మల, నాగమణి, పద్మ, రాధా, మిరియాల నాగమణి, సుజాత, రాణి, లక్కోజు వెంకటలక్ష్మి, సంధ్యా , పూనేం సీతక్క, శాంత కుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
26 జనవరి 2025
cknews7484@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# 18 సం" దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి "ఓటు మన హక్కు".

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం ఏర్పరచి జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి తెలియజేశారు. కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మన జిల్లాలో ఉన్న పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలలో ఓటు వేయవలసిందిగా మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాల నుండిన యువతి యువకులందరూ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వకృత్వ ,వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డు ను కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్యకి మరియు డి ఎల్ ఎం టి పి.సాయి కృష్ణ కు అందజేశారు. కొత్తగూడెం కింద నూతన ఓటర్లకు ఈపిఐసి కార్డ్స్ అందజేశారు. ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానించారు. సీనియర్ సిటిజన్ని కూడా సన్మానించారు దివ్యాంగుల ఓటర్లు ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్స్ నూతన ఓటర్లు సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్య చందన, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, డి.ఎస్.పి రెహమాన్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎలక్షన్ సెల్ తాసిల్దార్ ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్ ప్రసాద్, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, చుంచుపల్లి తాసిల్దార్ కృష్ణ, పాల్వంచ తాసిల్దార్ వివేక్, రంగాప్రసాద్, అంజాద్ భాష , డి ఎల్ ఎం టి సాయి కృష్ణ విద్యార్థులు సెయింట్ మేరీస్, సింగరేణి గర్ల్స్, వివేకవర్ధని మొదలగు విద్యా సంస్థల వారు పాల్గొన్నారు.

# పదేండ్లు అధికారంలో ఉన్న ఒక్క రేషన్ కార్డు ఇవని బి ఆర్ ఎస్

- కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు సూటి ప్రశ్న



**జనవరి 25 ( సీ కే న్యూస్) చేగుంట :**ప్రజల సమక్షంలో లబ్ధిదారులఎంపికను చూసి ఓర్వలేక విమర్శలు
ఏనాడైనా మండల, పట్టణ ప్రజల సమస్యలు పట్టించుకున్నారా
గత పదేండ్లు ఇటు టిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని రెండు పార్టీలను విమర్శించారు.రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే, ఇది చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పర్యాయం, టీ అర్ ఎస్ ,రామలింగారెడ్డి, అతను చనిపోహినప్పుడు బిజెపి, మళ్ళీ ఎలక్షన్ లో టీ అర్ ఎస్ ఎమ్మెల్యే (ప్రస్తుతం ),అధికారం లో ఉంటే నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా చేగుంట కు వచ్చి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేడని ఆయన అన్నారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో అధికారుల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు.నియోజవర్గానికి చెందిన కొంత మంది బిఆర్ఎస్ నేతలు తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా బిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని నవీన్ కుమార్ ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ, కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సమోద్దీన్, మండల యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్, సినియర్ నాయకులు కాషా బోయినా శ్రీనివాస్ తదితరులు పాల్గున్నారు

# టౌన్ సిఐ ని ట్రాపిక్ ఏఎస్ఐ ని సత్కరించిన ఆదివాసి సంఘాల నాయకులు.

- అధికారులకు గ్రీన్ కలాన్ని బహుకరించి, శాలువా తో సత్కరించిన ఆదివాసీ నాయకులు.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**భద్రాచలం పట్టణ సీఐగా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్ ని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి గ్రీన్ పెన్ను బహుకరించారు. అదేవిధంగా భద్రాచలం పట్టణం ట్రాఫిక్ ఏఎస్ఐ గా ప్రమోషన్ వచ్చిన శంకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి గ్రీన్ పెన్ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ సీఐ గా నూతన బాధితులు చేపట్టిన రమేష్ లా అండ్ ఆర్డర్ సమస్యలు పరిష్కారం చేయాలని పట్టణంలో ఫ్రెండ్లీ పోలీస్ గా పోలీస్ యంత్రాంగం ప్రజల్లో మమేకం కావాలని సూచించారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ ప్రజా సంక్షేమ పోలీస్ సంక్షేమంగా భావిస్తామని వారు తెలిపారు. అనంతరం పట్టణ ట్రాఫిక్ ఏ ఎస్ ఐ గాప్రమోషన్ లభించిన శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఆయన సేవలను కొనియాడారు .
ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి, మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర నాయకులు కంగాల రమణ కుమారి. మహిళా శక్తి నాయకులు శీలం దుర్గ, పెనుబల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 250 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన.






- నేటి మన గణతంత్ర సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.
- ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 25,**76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, మరియు శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొత్రాజుల గుట్ట) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ జెండా యొక్క విశిష్టతను, దేశభక్తిని చాటుతూ 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, దేశం దేశం వీరుల దేశం భారతదేశం అని నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ కూడా ఈ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ నెహ్రూ పటేల్ నేతాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని అన్నారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.
ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి రామకృష్ణ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ ఎం పులిపాటి రామకృష్ణ
ఉపాధ్యాయులు ధనకొండ. శ్రీనివాసరావు , పి ఈ టి రమణ, ట్రస్టు నిర్వాహకులు బాలరాజు, బూరం. నవీన్, బి సాయికుమార్ ,వంశీ , ఎడ్విన్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎస్ రమేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు.


నిజాయితీకి చక్కని పురస్కారం ఐ ఎఫ్ టి యు నాయకులు మంగీలాల్ హర్షం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా ఉత్తమ సింగరేణి అధికారి గా ఎంపికైన ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం ఆయన కార్యాలయం లో శాలువాతో సత్కరించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ పర్సనల్ డిపార్ట్మెంట్లో సంక్షేమ అధికారిగా పర్సనల్ మేనేజర్ గా గత 14 సంవత్సరాలుగా వివిధ హెూదాలలో మణుగూరు ఏరియాతో చక్కని సంబంధాలు కలిగిన అధికారిగా సమయానికి కార్మికుల ఇటు కార్మికులకు అటు యాజమాన్యానికి చక్కని వారధిగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా మరియు సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా అనేక స్వచ్ఛంద సంస్థలకు సంస్థ నుండి ఇతోదిక తోడ్పాటు అందే విధంగా తల్లో నాలుకల చురుకైన పాత్రను పోషించడమే కాకుండా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి పలు సమస్యల పరిష్కారంతో పాటు పిఎఫ్ పాస్ బుక్కులు సమయానికి అందే విధంగా సహకరిస్తున్న డీజిఎం పర్సనల్ ఏరియా అధికార ప్రతినిధి రమేష్ మణుగూరు ఏరియా ఉత్తమ సింగరేణి అధికారిగా ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే నిజాయితీ నిబద్ధతతో సింగరేణిలో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కాంట్రాక్ట్ కార్మికులు అమృత రావుకే గురుమూర్తి జి నాగేశ్వరరావు ఎం సాంబయ్య ఐ గోపి ఎం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం అభివృద్ధికి ఎమ్మెల్యే తెల్లం కృషి అభినందనీయం......!

పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు......!




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం కాలంలోనే భద్రాచలం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అభినందనీయుడని పవర్ బాయ్స్ నాయకులు వల్లపు ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం శాసనసభ్యులు తెల్లం డాక్టర్ వెంకటరావు జన్మదినాని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా వైద్యుడిగా విద్యావంతుడిగా అత్యధిక మెజార్టీ తో గెలిచిన వెంకట్రావు ఏజెన్సీ వ్యాప్తంగా నిరంతరం పర్యటిస్తూ సామాన్య ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. ప్రత్యేకంగా యువజన రంగంపై దృష్టి సారించి యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వెంకట్రావు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి దసరా ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖను ఇతర శాఖలను అప్రమత్తం చేసి ఉత్సవాలను విజయవంతం చేసి యువకుల మనసులో శాశ్వత స్థానాన్ని ఎమ్మెల్యే పొందారని కొని ఆడారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. తనను అభినందించడాని కి వచ్చిన యువకులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోనే అత్యంత వైభవంగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న ఘనత పవర్ బాయ్స్ కె దక్కుతుందని భవిష్యత్తులో ఈ కమిటీ మరింత ఐక్యతతో ఉత్సవాలతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నేటి రాజకీయాలకు యువతే కీలకమని దేశ సమగ్రతను కాపాడేందుకు యువకులు రాజకీయాలలోకి రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో పవర్ బాయ్స్ సభ్యులు సందీప్ శతకీర్తి సతీష్ సంతోష్ సాయి వర్మ రేవంత్ తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు ఏరియా ఉత్తమ అధికారిగా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**
మణుగూరు ఏరియాలో 2021 మే నుండి డిజిఎం (పర్సనల్) గా విధులు నిర్వర్తిస్తూ సంక్షేమ విభాగానికి సంబంధించిన ఉద్యోగుల పదవి విరమణ బెనెఫిట్స్, సి. ఎం. పి. ఎఫ్. పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హెచ్.బి.ఏల్. ఐ.ఆర్.ఎస్/ సిపిఆ ర్ఎంఎస్ క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియరెన్స్ చేపించడం, కోర్టు కేసుల పురోగతుల వివరాలు వెబ్ సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేపించడం, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించడం, క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్ఎస్ఏ, క్వార్టర్స్ డిజిటలైజేషన్ చేయడం వంటి కీలక అంశాలలో సంబందిత అధికారులు మరియు సిబ్బందితో సకాలంలో ఎప్పటికప్పుడు పూర్తి అయేల తగిన ఆదేశాలు జారీ చేస్తూ, అలాగే కార్మిక సంఘాల నాయకులతో సమస్యలు సామరస్యంగా పరిష్కరిస్తూ ఏరియా పారిశ్రామిక ప్రశాంతత కాపాడడంలో ఎంతో చురుకైన పాత్ర పోషించడాన్ని దృష్టిలో ఉంచుకొని డిజిఎం(పర్సనల్) సలగల రమేశ్ ప్రతిభను సింగరేణి యాజమాన్యం ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి వారిని రిపబ్లిక్ డే 2025 వేడుకల సందర్భంగా కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో గౌరవ సి అండ్ ఎం డి ఎస్ బలరాం, చే బహుమతి ప్రదానం, సన్మానం జరుగుతుంది.
డిజిఎం (పర్సనల్) సలగల రమేష్ ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఏరియా ఉన్నత అధికారులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ డిజిఎం ( పర్సనల్)కి శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మసాగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమాలు




**సీకే న్యూస్ జనవరి 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద ధర్మసాగర్ బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేషన్గన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య
ముఖ్యఅతిథిగా విచ్చేశారు.
రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలు అమలు చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రకటించిన పథకాలు ప్రతి పేదవారికి కుటుంబానికి చేరాలని ఎంతోమంది రైతులకు రుణమాఫీ చేస్తామన్న డబ్బులు బ్యాంకుల్లో జమగాక రైతులందరూ తలనోరు కొట్టుకుంటూ రైతులు మరణిస్తున్నారని, చస్తున్న రైతుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదని, బిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచిన కడియం శ్రీహరి కాంగ్రెస్ తీర్థం తీసుకొని తానే అభివృద్ధి అందజేస్తున్న అన్నట్టు తాను పొగడ్తలు చెప్పుకుంటూ ఉన్నారు. ఇది సరి అయినది కాదు నీకంటే ముందు నేను బిఆర్ఎస్ ప్రభుత్వం లో తొలి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నాను ఘన్పూర్ అభివృద్ధికి నీవు చేయనటువంటి పనులు నేను చేసి పెట్టాను, అభివృద్ధి అనేది నీవు చేసావా, నేను చేసన అని ప్రజల వద్దకు ఎన్నికల రూపంలో వెళ్లి ప్రజల నుండి ఓట్లను ఆడుకుందాం అటువంటి ఒక చాలెంజి నీకే వదులుతున్న నీవు పార్టీ మారినందుకు తిరిగి మల్ల ప్రజల్లోకి వెళ్లి పోదాం నీవు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి నీవు ఎలక్షన్లో నిలబడు ప్రజలు నిన్నాదరిస్తారో నన్ను ఆదరిస్తారో చూసుకుందాం నీవు అనవసరంగా కెసిఆర్ మీద, కేటీఆర్ మీద హరీష్ రావు మీద కవిత మీద అనవసరంగా వారు చేయనటువంటి అంశాలను వారికి రుద్దుతూ రేవంత్ రెడ్డి దగ్గర ఏదో గొప్పగా చెప్పుకోవాలనుకుంటున్నావో అది మానుకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వాడివి నీవు కనుక తస్మాత్ జాగ్రత్త వారు చేయనటువంటి అసత్యాలను వారికి రుద్దుతూ మట్టిలో మాణిక్యం వంటి వారిని బలిగా చూపించి ప్రజలలో అభిమానం పెంచుకోవాలనుకుంటున్నారు. నీ ఆలోచనలు కరెక్ట్ కాదు, స్టేషన్ ఘన్పూర్ కు నీవు చేసింది ఏమీ లేదు, నీవు గ్రామాల్లోనికి వెళ్లితే ఎక్కడ సహించే అటువంటి వాళ్ళు లేరు, ఇక గ్రామపంచాయతీ ఎలక్షన్లు ఉన్నాయి అని మీ ప్రభుత్వం వారు నీవు గ్రామ సభలను పెట్టారు ఆ గ్రామసభలలో అందరూ చీచి అంటూ ఉన్నారు. నీకు జ్ఞానం ఉన్నట్లయితే నీ ప్రభుత్వం నిజంగా అభివృద్ధి ప్రజలకు చేస్తున్నదా అనే అటువంటి ఒక ఆలోచన చేసుకుని ప్రజల వద్దకు వెళ్లి అటువంటి సమాధానాలు చెప్పాలి కానీ అబద్ధపు మాటలు చెప్పి నీవు మోసం చేస్తున్నావు, కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా ఏవైతే ఆరు పథకాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మసిబూసి మారడుగాయా చేసి రాజ్యమేలుతున్నరు, రాబోయే కాలంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో మీ కాంగ్రెస్ పార్టీని తుక్కుతుక్కు ఓడిస్తామని తొందరలో కాలం రాబోతుందని, స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మండలాలన్నింటికీ నేను పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్గన్పూర్ అభివృద్ధి చెందినటువంటి మాట వాస్తవమే బి ఆర్ఎస్ చేసిన అభివృద్ధికి విరుద్ధంగా అంతా నేనే చేశానని డప్పు సాటింపు వేసుకుంటూ ఉన్నారు. కడియం శ్రీహరి ఇకనైనా నీవు అజ్ఞానంలో ఉండకుండా జ్ఞానముతో ఉండి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు పేదవారికి అమలు చేయాలని, లేకపోతే మీకు ప్రజల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు అన్నారు.

# రక్తదానం ప్రాణదానం తో సమానం.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**రక్తదానం ప్రాణ దానంతో సమానం అని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ స్మార్ట్ సహకారంతో మేనేజర్ పెద్దపల్లి మహేష్, ఉలవపూడి వెంకట గౌతమ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరూ మరో పది మందికి రక్తదానం ఆవశ్యకతను తెలియజేయాలని కొత్వాల అన్నారు. కొత్వాల ను సత్కరించిన రిలయన్స్ మార్ట్ ఉద్యోగులు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కొత్వాలను కాంగ్రెస్ నాయకులు రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ తల్లి దేవాలయం మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉలవపూడి రాము, ఉలవపూడి నవీన్, కందుకూరు రాము, పులి సత్యనారాయణ, గంధం నరసింహారావు, అజ్మీర రమేష్, వై మహేష్, గంధం సతీష్, కాసిం, బాలు, రిలయన్స్ స్మార్ట్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు....

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం
- పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలి
- ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -25:**నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.
శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.
జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు.
నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.
నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.
నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.
నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.
ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.
ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ
- శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -25:**జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు.
అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డార్విన్ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమం




**సీకే న్యూస్ జనవరి 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**జన విజ్ఞాన వేదిక , ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డార్విన్ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమంలో ధర్మసాగర్ మండలం, ముప్పారం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో, ఇంటర్మీడియట్ విద్యార్థుల అవగాహన నిమిత్తం, ప్రత్యేక అధికారి మాధవి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ధర్మసాగర్ మండలం సీనియర్ సైన్స్ అధ్యాపకులు సురేష్ సమన్వయంలో జరిగిన, ఈ సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న వేదిక తెలంగాణ రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్ కీలక ఉపన్యాసం చేస్తూ, డార్విన్ ప్రాథమిక సూత్రాలు ఆధునిక జీవశాస్త్రం, వైద్యం జీవుల పరిరక్షణపై ఉండే ప్రభావాలు విస్తృత ప్రజా బహుళయంలో అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని , డార్విన్ పరిణామ సిద్ధాంతం ఆధునిక జీవ శాస్త్రానికి మూల స్తంభం అని, ప్రతి జాతి యధాతథంగా కాకుండా తమ పూర్వీకుల నుండి ఆవిర్భవించి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవులు పరిణామం చెందడం అనేది వాటి సహజ లక్షణం అనే పరిణామ సత్యాన్ని ప్రజానీకం అర్థం చేసుకోవాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -25:**
ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..

**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

**సికె న్యూస్ ప్రతినిధి**
సంజీవరెడ్డి భవన్-ఖమ్మం
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు ఈరోజు వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గా చెపుతున్న కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి కష్టాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి ఈరోజు రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారు ఆ ధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై టిఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అనకొండ చేయడం అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు బుద్ధి చెప్పారు అయినా మీరు మారట్లేదు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి కట్టుగారెండు కళ్ళలాగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలో వునదలి ఆర్థిక లోటు వున్న కానీ వాటిని అధిగమించి ముందుకు సాగుతున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు..
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసే ఆర్థికంగా దెబ్బతీసే రాష్ట్రాన్ని దోచుకు తిన్న టిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు %ూజజ% సభ్యులు,%ాదీజ% సెల్ జిల్లా అధ్యక్షులు,కామేపల్లి %ూాజూ% చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,%×చీఖజ%, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా %×చీఖజ% వర్కింగ్ ప్రెసిడెంట్ %వీస ౯% పాషా, జిల్లా %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర %×చీఖజ,ాదీజ% సెల్ అధ్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఐలయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు.....!

- సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు.
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య సంతాప సభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**
సిపిఐ ఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మృతి ప్రజా పోరాటాల కు సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. శనివారం గుండెపోటుతో మృతి చెందిన కాసాని ఐలయ్య మృతికి సంతాపంగా స్థానిక బండారు చంద్రరావు భవనంలో ఐలయ్య చిత్ర పటానికి పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుజాతనగర్ పంచాయతీ సర్పంచిగా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకుడిగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత కాసాని ఐలయ్య కు దక్కుతుందని అన్నారు. నిస్వార్థ ప్రజా నాయకుడిగా ప్రజా పోరాటాల పెద్దదిక్కుగా ఉన్న ఐలయ్య అకస్మాత్తుగా మృతి చెందటం కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసిందని అన్నారు. సుదీర్ఘకాలంగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఐలయ్య ఎన్నో విజయాలు సాధించారని కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ పరిసర ప్రాంతాలలో ఇండ్ల పోరాటాలు నిర్వహించి పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత ఐలేఖ దక్కుతుందని అన్నారు. ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురైన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర మహాసభలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో గుండెపోటుతో ఐలయ్య మృతి చెందటం విచారకరమని రాష్ట్ర మహాసభలో సైతం ఐలయ్యకు నివాళులు అర్పిస్తున్నామని శరత్ బాబు స్పష్టం చేశారు. ఈ సంతాప సభకి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షత వహించగా సంతోష్ కుమార్ లీలావతి జీవనజ్యోతికుంజా శీను, అజయ్ కుమార్ ఎంవిఎస్ నారాయణ కొరడా శ్రీనివాసరావు రాయల రాములు బి జి ఎల్ పి దాసు మురళీకృష్ణ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయండి

- పి ఎస్ సి డబ్ల్యూ యూ టీయుసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి
- సింగరేణి డిపార్ట్మెంట్లలో మహాసభలకు, ముద్రించిన కరపత్రాల ఆవిష్కరణ




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 25,**
బొగ్గు పరిశ్రమల్లో దేశవ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు 2013 నుండి అమలు జరుగుతున్నాయన్నారు. సింగరేణిలో మాత్రం గత పది సంవత్సరాల ప్రభుత్వంలో నయా పైసా పెంచిన పాపన పోలేదని, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు, షేక్ యాకుబ్ షావలి అన్నారు. ఈనెల 31న శుక్రవారం రోజు ఇల్లందు, ఎల్లన్న భవనంలో, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్, వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల డిపార్ట్మెంట్ అడ్డాలలో మహాసభకు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ చిన్న జీతంలో కాంట్రాక్టు కార్మికుల దగ్గర సీఎం పిఎఫ్ కట్ చేస్తున్నారన్నారు. కానీ వారి సీఎం పిఎఫ్ లో ఎంత జమయిందో తెలుపకపోవడం బాధాకరమన్నారు. కన్వీనియన్స్ టెండర్లు మారుతున్నాయని, కొత్త టెండర్లు పిలుస్తున్నారు. ఆ డ్రైవర్ కి ఉద్యోగం ఉంటది ఉండదు ఇప్పటిదాకా కట్ చేసిన పైసలు హెూల్డ్ లో పెట్టిన మంటున్నారు. డ్రైవర్ ఉద్యోగం లేకపోయినా సింగరేణి చుట్టు తిరుగుతూనే ఉండాల్సిన పరిస్థితి దాపురించక ముందే వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. జాప్యం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు.
కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు సింగరేణిలో పెంచేందుకు గత ప్రభుత్వం ముఖం చాటేసింది. వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచే నిర్ణయం తీసుకోకపోతే కలిసొచ్చే సంఘాలతో కలుపుకొని పెద్ద ఎత్తున కార్మికులను పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు. అందుకు ఇల్లందులో ఈనెల 31న జరుగు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సభలో చర్చించి భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించేందుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాల్సిందిగా సింగరేణిలో అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, కార్యక్రమంలో సింగరేణి కన్వీనియన్స్ డ్రైవర్ల యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి, రెడే బోయిన గోపి, బ్రాంచ్ నాయకులు, చంద్రమోహన్, రమేష్, తరుణ్ గాదె రాజేశ్వరి, విజయ, లింగమూర్తి, సైదా మల్లేశ్వరి, ఉపేందర్, నిర్మల శేఖర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ డే పై అవగాహన సదస్సు ప్రభుత్వ పాఠశాలలో




**జనవరి 25 ( సీ కే న్యూస్) చేగుంట** :నర్సింగ్ మండల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేతా మాక్ పోలింగ్ నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు ఓటు హక్కు ప్రాధాన్యత వివరించారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్ర రావు,రామక్రిష్ణ,భాస్కర్,రమేష్, శర్మ స్వామి,ప్రసాద్,వెంకటేశం,కిసాన్, అశోక్,శివ రాములు,సంతోష్,స్వప్న,పుష్పా లతా,సంతోషి రాణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అన్ని అర్హతలు ఉన్నా అన్యాయం చేశారు

**.సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మంకు చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగళ్ల యాదగిరి మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేశారు. డ్రైవర్ పోస్ట్ కు కావలసిన అన్ని అర్హతలు ఉన్న తనను కాకుండా హ్యాండీక్యాప్డ్ తో పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పది సంవత్సరాల సీనియారిటీ తక్కువ, అదేవిధంగా తనకంటే తక్కువ వయస్సు గల షేక్ అక్బర్ ను అక్రమ పద్ధతిలో ఎంపిక చేసి తనకు అన్యాయం చేశారని రేగళ్ల యాదగిరి ఆరోపించాడు. ప్రభుత్వం మెడికల్ కళాశాల - ఖమ్మం ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నాడు.




నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు ఉన్న తనకే డ్రైవర్ ఉద్యోగం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## ఐ ఎల్ పీ ఎ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిని, ( సాయి కౌశిక్),జనవరి 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ ఎల్ పీ ఎ క్యాలెండర్ ఆవిష్కరణ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎల్ పీ ఎ కన్వీనర్ జే గోపికృష్ణ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గారిచే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ఐ ఎల్ పీ ఎ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ నీ ఉద్దేశిస్తూ కలెక్టర్ మహాత్మ పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనతో ఈ సంఘం నడవడం గొప్ప విషయమని సమాజంలో సమానత్వమే ప్రతిపాదికగా ఎప్పటికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఐ ఎల్ పీ ఎ జిల్లా కన్వీనర్, సీనియర్ న్యాయవాదులు జే గోపికృష్ణ, వివి సుధాకర్ రావు, బండ్ల రాజశేఖర్, నర సింహెూజు నరసింహ చారి మహిళా న్యాయవాది భానుప్రియ మాట్లాడుతూ సమాజంలో అవకాశాలు ప్రజలందరికీ సమస్థాయిలో దక్కాలని, కులం మతం ప్రాంతం జెండర్ డిస్క్రిమినేషన్ కారణంగా ఏ ఒక్కరూ అవకాశాలు దక్కకుండా ఉండాలని అందుకొరకే ఐ ఎల్ పి ఏ పోరాటాలు కొనసాగిస్తుందని, రాజ్యాంగ రక్షణ దేయంగా ఐ ఎల్ పి ఏ పాటు పడుతుందని, ప్రతి వర్గానికి లీగల్ నాలెడ్జ్ అందుబాటులోకి వచ్చే విధంగా ఐ ఎల్ పి ఏ 300 రోజులు ఆన్లైన్ ద్వారా ఫ్రీగా లీగల్ క్లాసెస్ అందిస్తుందని భవిష్యత్తులో ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ బిడ్డలు ఒక్కతాటి మీదికి రావాలని, ఐక్యంగా సమాన అవకాశాలు దక్కించుకునే దాంట్లో అందరము పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిస్తూ శూద్ర సమాజంలో ఉన్న సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఐ ఎల్ పీ ఎ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్రా కామేష్, ఎర్రపాటి కృష్ణ, మహిళా న్యాయవాది షాజహాన్ పర్వీన్, కట్టకోజుల నాగేశ్వరరావు, కర్ణకంటి శ్రీధర్, లక్కినేని వెంకట దుర్గారావు, మారపాక రమేష్ కుమార్, యాస యుగంధర్, అంకుష్ పాషా , శ్రీరాముల రవి, రామారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాజకీయాల నుంచి తప్పుకుంటే పాప ప్రక్షాళన అయిపోతుందా

- మీ విధ్వంసాల వల్ల నష్టపోయిన వారికి సమాధానం చెప్పాలి
- విజయసాయిరెడ్డిపై భీమిలి ఎమ్మెల్యే గంటా ఫైర్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 25** : రాజకీయాల నుంచి తప్పుకున్నంత మాత్రాన విజయ సాయిరెడ్డి చేసిన పాపాలు ప్రక్షాళన అయినట్టు కాదని, ఆయన సాగించిన విధ్వంసాలతో నష్టపోయిన వారికి సమాధానం చెప్పాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు మాదిరిగా దసపల్లా భూములు సహా విశాఖ భూ దందాలపై ఫిర్యాదులు వస్తే సాయిరెడ్డిపై చట్టబద్ధమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో విశాఖ ఇంచార్జ్ గా ఉన్న విజయసాయిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, వారి కంపెనీల పేరు మీద భీమిలి నియోజకవర్గంలో 2 లక్షల గజాల భూములను కొట్టేశారన్నారు. నరసింహస్వామి కొలువై ఉన్న తర్లువాడ కొండను కుమార్తె విద్యాసంస్థ కోసం హస్తగతం చేసుకోవాలని ప్రయత్నించడం సాయిరెడ్డి భూ దాహానికి పరాకాష్టగా అభివర్ణించారు. శుక్రవారం వస్తే ఎవరి కట్టడాన్ని కూల్చేస్తారో, ఎవరి భూముల్లో పాగా వేస్తారో తెలీక విశాఖ ప్రజలు బిక్కు బిక్కుమంటూ ఉండేవారన్నారు. గీతం కాలేజీ గోడ, భవనాలు, తన అల్లుడు ఫార్మ్ హౌస్, పల్లా శ్రీనివాస్, పీలా గోవింద సత్యన్నారాయణ భవనాలు, సిరిపురంలోని హర్ష వర్ధన్ ప్రసాద్ రెస్టారెంట్ అకారణంగా కూల్చివేశారని తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దసపల్లా, రేడియంట్, ఎన్.సి.సి., రామానాయుడు స్టూడియో భూములు, రాడిసన్ రిసార్ట్స్ లలో జోక్యం చేసుకుని, వాటి యజమానులను గుప్పిట్లో పెట్టుకుని లబ్ధి పొందారని ఆరోపించారు. వైసీపీ ఎలాంటి దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు జగన్ కు నీడ లాంటి విజయ సాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారంటే వైసీపీ ఎలాంటి దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని గంటా శ్రీనివాసరావు చెప్పారు. మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, అవంతి శ్రీనివాస్ లాంటి అనేకమంది వైసీపీని వదిలి బయటకు వస్తున్నారని, త్వరలో ఇంకా అనేకమంది రాజీనామాలు చేయబోతున్నారని తెలిపారు. 151 ఎమ్మెల్యే, 22 ఎంపీ సీట్లు గెలుచుకున్న వైసీపీ అధం పాతాళానికి పడిపోవడానికి కర్త, కర్మ, క్రియ జగన్మోహన్ రెడ్డేనన్నారు. చంద్రబాబు కుటుంబంతో విభేదాలు లేవని, పవన్ కల్యాణ్ తో చిరకాల స్నేహం ఉందని ట్వీట్ లో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీలో జగన్ ఒక్కరే మిగులుతారు తాను ముందు నుంచి చెబుతున్నట్టు వైసీపీ మునిగిపోయిన నావ అని, అందులో చివరికి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారని చెప్పారు. ఆంధ్రుల గుండె చప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం మాట్లాడడానికి కార్మికులకు ఎయిర్ పోర్టులో కేవలం 2 నిముషాల సమయం ఇచ్చిన జగన్ కు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే హక్కు లేదన్నారు. వైసీపీ హయంలో అట్టడుగుకు వెళ్లిపోయిన ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సక్సెస్ అయ్యారన్నారు. అయిదేళ్ల పాలనలో కుంటి సాకులు చెప్పి దావోస్ కు వెళ్లని వైసీపీ నాయకులు అభివృద్ధి పరంగా కూడా విఫలమయ్యారని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబుపై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఐటీ హబ్ గా చేసే క్రమంలో టీసీఎస్, గూగుల్, హెచ్.సి.ఎల్. వంటి సంస్థలను విశాఖకు తీసుకువచ్చిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు.
అవి అభిమానంతో అన్న మాటలే పుట్టినరోజు సందర్భంగా జరిగిన సభలో లోకేష్ ను ప్రధానిగా చూడాలని తన కుమారుడు రవితేజ అన్న విషయం సామాజిక మాధ్యమాల ద్వారానే తెలుసుకున్నానని, అది లోకేష్ పై ఆయనకు ఉన్న అభిమానంతో వ్యక్త పరిచిన వ్యక్తిగత అభిప్రాయం అయ్యుంటుందని అన్నారు. జనసే న భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, కె.దామోదరరావు, త్రినాధ్, యర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

CK చంద్రకాంత్ NEWS తెలుగు దినపత్రిక



## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి రైతులను ఆదుకోవాలి నష్టపోయిన రైతులకు వెంటనే ప్రతిఫలం చెల్లించాలి.

- పాల్గొన్న వలిగొండ మండల టీఆర్ఎస్ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2 5.**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో రీజినల్ రింగ్ రోడ్ అలైమెంట్ మార్పులు చేయాలనీ రైతులకు న్యాయం చేయాలనీ రైతులతో కలిసి కాలెక్టర్ కు వినతి పత్రం అందజేసినరూ.

ఈ కార్యక్రమంలో లిభువనగిరి మాజీ ఏమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లి మరియు లిభువనగిరి పార్లిమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మరియు బిజెపి పార్టీ నాయకులు టిఆర్ఎస్ మండల నాయకులు జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి, అప్రోచ్, పాల్గొన్నారు.

## మీ కోసం మీ పోలీస్ ఏదైనా సమస్య వచ్చినట్లయితే 24/7 ఎప్పుడైనా ఫోన్ చేస్తే తగిన సహాయ సహకారాలను అందిస్తామని తెలిపిన వన్ టౌన్ సీఐ జీడీ బాబు

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 25 :** ఈరోజు క్వీన్ మేరీ



హై స్కూల్ నందు. సుమారు వెయ్యి మంది విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ను ఈ క్రింది తెలిపినటువంటి విషయాల నందు కండక్ట్ చేయడం జరిగింది. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేయడం జరిగింది.

సైబర్ క్రైమ్ గురించి మరియు బాగా చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలని చెప్పడం జరిగింది. సెల్ఫోన్ ఎక్కువగా వాడ రాదని, ఎవరైనా రాగింగ్ కి పాల్పడిన ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నించిన వెంటనే జీడీ బాబు ఇన్స్పెక్టర్ కి తెలియజేయాలని సూచించడం జరిగింది. త్వరలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ జరుగుతున్నందున పిల్లలందరూ బాగా చదువుకోవాలని ఉన్నత ఆశయాలను సాధించాలంటే చదువు ఒకటే మార్గం అని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జి.డి బాబు తెలియజేయడం జరిగింది. ఏదైనా సమస్య వచ్చినట్లయితే 24/7 ఎప్పుడైనా ఫోన్ చేస్తే తగిన సహాయ సహకారాలను అందిస్తామని చెప్పడం జరిగింది. పోలీస్ సేవలు వినియోగించు కోవాలని తెలియజేయడం జరిగింది.

## బాల భారతి విద్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**తల్లాడ / జనవరి / 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**స్థానిక బాల భారతి విద్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా 'మాక్ అసెంబ్లీ'ని నిర్వహించారు . దీనిలో భాగంగా విద్యార్థులే ముఖ్యమంత్రి, మంత్రులు ,ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. అసెంబ్లీ సమావేశాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో బిల్లులు ఎలా ఆమోదం పొందుతాయో, పరిపాలన ఎలా సాగుతుందో అని ,శాసనసభ సమావేశం ద్వారా నియోజకవర్గంలో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో, వాదనలు ,ప్రతి వాదనలు వినిపించారు. విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో %ఖ.ా.వీ% విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి .ప్రవీణ్ , ప్రిన్సిపల్ తాళ్ళూరి. రామారావు ,ఇంచార్జ్ యాచమనేని. శశాంక్ , సోషల్ టీచర్లు రాము, భాస్కరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యాసరచనలో ఉత్తమ బహుమతులు అందుకున్న విద్యార్థినీలు విద్యార్థులు.

- భవ్యశ్రీ ని అభినందించిన జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**15 వజాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్య , డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలలో భాగంగా ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్ శనివారం బహుమతులు అందజేశారు. అందులో భాగంగా భద్రాచలం కొర్రాజుల గుట్ట నన్నపనేని పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కంచర్లపల్లి భవ్యశ్రీ కి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డ్ అందించారు. ఓటు హక్కు ను వినియోగించుకోవాలని వ్యాసరచన లో జిల్లా స్థాయిలో గుర్తింపును దక్కించుకుంది. పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటు వెయ్యాలని మతం , జాతి , కులం , వర్గం , బాషా బేధాలు లేకుండా ఎటువంటి వత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు వలన ఉపయోగాలు తెలుపుతూ ప్రథమ బహుమతికి ఎన్నికైంది. నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు బి. కృష్ణ ,స్వర్ణాంజలి లతో పాటు సహచర ఉపాధ్యాయులు సహకరించారని విద్యార్థి భవ్యశ్రీ తెలిపింది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

అన్నారుగూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు



**తల్లాడ / జనవరి /25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు గూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం హైస్కూల్ విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధం అన్నారు. ఓటు ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించవచ్చునన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఉపాధ్యాయులు రామారావు,లాల్ సాహెబ్,అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## మన రాజ్యాంగమే మన బలం.. అందరం గౌరవించుకోవాలి.

సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతి ఏర్పాటు కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,** 76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీన్ని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 75 గజాల ఇళ్ల స్థలాల ప్రాంగణానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం

-భగత్ సింగ్ నగర్ నామకరణ బోర్డును ఆవిష్కరించిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,** గృహ లక్ష్మీ పథకం కింద పాత కొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ల ప్రాంతంలో 75 గజాల స్థల ప్రాంగణానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణ బోర్డును కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి ఆవిష్కరించారు ఈ సందర్భంగా కాపు సీతా లక్ష్మి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జములయ్యలు మాట్లాడుతూ ఈనెల 20వ తారీకు కొత్తగూడెం మున్సిపల్ సాధారణ సమావేశంలో గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని గారి సమక్షంలో 36 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఈ యొక్క ప్రాంతానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం చేయాలని తీర్మానం చేయడం జరిగిందని, గతంలో మాజీ శాసనసభ్యులు గారి టైంలో ఇళ్ల స్థలాల అర్హులను గుర్తించడం జరిగిందని ఇప్పుడున్న మన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో 807 మంది లబ్ధిదారులకు హద్దులు నిర్ణయిస్తూ రాళ్లు పాతి వారికి ఇళ్ల స్థలాలను అందించడం జరిగిందని అన్నారు. నేడు మన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సహకారంతోనే కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క పేరు ఏ పార్టీకి సంబంధించింది కాదని, స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని గడగడ లాడించి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ పేరు పెట్టడం అందరికీ ఆమోదయోగ్య మైందని భావిస్తున్నామని వారు అన్నారు. ఈ ప్రాంతంలో గృహ నిర్మాణం చేసుకోని ఇంటి నెంబరు తీసుకోవాలంటే ఈ యొక్క ప్రాంతానికి ఒక పేరు ఉండాలని భావించి 36 మంది కౌన్సిలర్ల ఆమోదంతో ఈ యొక్క నిర్ణయాన్ని తీసుకొని ఈ ప్రాంతానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ పేరు నామకరణం చేయడం పట్ల 36 వార్డుల నుండి వచ్చినటువంటి లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ పేరు పెట్టడం ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కేశం శెట్టి సుజాత ,కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, కోలాపూర్ ధర్మరాజు, బండి నరసింహా, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్, అంబుల వేణు ,తంగెళ్ల లక్ష్మణ్, మోరే రూప, వణిచర్ల విమల, తలుగు అనిల్, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, మోరే రమేష్, కేశం శెట్టి విజయ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాద్రి డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భావం

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, జనవరి 25 :**

డెస్క్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్తంభాద్రి డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భవించింది. ఖమ్మం మమత రోడ్డులోని విన్ ఫీల్డ్ పాఠశాల ఆవరణలో శనివారం వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ప్రధాన పత్రికల ఎడిషన్ ఇంచార్జిలతో పాటు, సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ ఇళ్ల స్థలాలకు సంబంధించి హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ప్రెస్ క్లబ్ సభ్యత్వం తదితర అంశాలపై కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. కొందరు యూనియన్ నాయకులు డెస్క్ జర్నలిస్టుల పట్ల చూపిస్తున్న అకారణ వివక్షను సమావేశం ఖండించింది. వర్కింగ్ జర్నలిస్టు చట్టం ప్రకారం డెస్క్ జర్నలిస్టులు అన్ని సంక్షేమ పథకాలకు అర్హులని పేర్కొంది. అక్రిడిటేషన్ కార్డులతో పాటు అర్హత వున్న డెస్క్ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం పునరుద్ధరించడంలో జాప్యం చేస్తుండటంపై సమావేశం ఆక్షేపణను, అసంతృప్తిని వ్యక్తం చేసింది.

భవిష్యత్ కార్యాచరణను ప్రకటించేందుకు త్వరలో మరోమారు సమావేశం నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

కాగా తమ ఫోరం ఏ యూనియన్ కు అనుబంధం కాదని, పూర్తిగా తటస్థంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని సమావేశం పేర్కొంది. అలాగే జర్నలిస్టుల ఉమ్మడి సమస్యలపై యూనియన్లు నిర్వహించే పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఎడిషన్ ఇంచార్జిలు శంకర్ రావు శెంకేసి (ఆంధ్రజ్యోతి), జి.కేశవ్ కుమార్(సాక్షి), పి.వెంకటప్పయ్య (నమస్తే తెలంగాణ), కొల్లు రాజేశ్, కొమ్మినేని ప్రసాదరావు, కాంకూరి వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, పాల రమేశ్, బాలకృష్ణ, బి. రాంబాబు, పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబామైన శ్రీనివాసుకి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ ప్రజలు





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) జనవరి 25 లింగరాజుపల్లి గ్రామనికి చెందిన ఇంజమూరి శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో ని ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లింగరాజుపల్లి గ్రామస్తులు ఇంజమూరి శ్రీను ని కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకొని తమ వంతు సాయంగా 70,000 రూపాయలు ఇవ్వడం జరిగింది.వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి 20000, మెట్టు వెంకట్ రెడ్డి 10000, మెట్టు అనంత రెడ్డి 5000, భూషిపాక నరేష్ 5000, అలానే నరేష్ ఆధ్వర్యంలో తన స్నేహితుని ఆధ్వర్యంలో 13000, ఎర్ర కృష్ణ రెడ్డి 2000, ఎడ్ల ప్రతాప్ రెడ్డి 1000, ఆనంతుల నర్సిరెడ్డి 2000, బోయిన రాములు 2000, పడకంటి కొండల చారి 2000, ఎడ్ల రఘుపాల్ రెడ్డి 1500, ఆంబోజు అంజయ్య ఆర్మీ 1500, ఎడ్ల యాదిరెడ్డి 1000, కావటి మచ్చగిరి 1000, పగిడి పల్లి శ్రీనివాస్ చారి 300, ఎర్ర నవీన్ రెడ్డి 1200, భూషి రవీందర్ 500, ఇంజమూరి నాగరాజు 1000 అందజేశారు.

## ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు , వేల గొంతులు కార్యక్రమానికి హరిదాస్ కుల సంఘం మద్దతు.....




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 25,**స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు నివసిస్తున్న హరిదాస్ కుల సంఘం కుటుంబ సభ్యులు సామాజిక ఉద్యమ పరివర్తకులు, మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఫిబ్రవరి 7న హైదరాబాదు లో తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి మా పూర్తి సంఘీభావం మద్దతు ఉంటుందని హరిదాస్ సంఘం నాయకులు పోయిన ప్రశాంత్, నీలాల శీను తెలిపారు. మా కులంలో పుట్టి సామాజిక ఉద్యమాలకు పద్ధతిగా ఉన్న మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో పయనిస్తున్న మేకల లత మా హరిదాసు సంఘం నుండి మద్దతు తెలపడానికి కోరడంతో మందకృష్ణ మాదిగ పోరాటం న్యాయ బద్ధమైన పోరాటం కాబట్టి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టడం, వెనుకపాటు గురవుతున్న అన్ని కులాలకు సామాజిక న్యాయం చేకూర్చే విధంగా ప్రజా పోరాటాలు చేసినందుకు మా సంఘం మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ హరిదాస్ సంఘం మద్దతు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, మహాజన మహిళా సమైక్య నాయకులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, తోకల సమత, నీలాల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన గ్రామసభలతో నైనా పేదల బ్రతుకులు మారేనా

## ప్రభుత్వాలు మారిన మారని పేదల బ్రతుకులు

**వేములపల్లి సీకే న్యూస్ జనవరి 25** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆశగా ఎదురుచూసేది ఒక పేదవాడు మాత్రమే కొత్తగా వచ్చిన ఈ ప్రభుత్వమైనా మా బ్రతుకులు మారుస్తుందేమో అని చిన్న ఆశ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి రాష్ట్రాన్ని కెసిఆర్ నాయకత్వంలో పది సంవత్సరాలు పరిపాలించడం ఎన్నికల హామీల సందర్భంగా ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూములు కట్టిస్తా అని నిరుపేదలైనటువంటి వారికి రేషన్ కార్డులు అందిస్తానని చెప్పడం జరిగింది అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు కొందరికే అందడంతో రాష్ట్రంలో స్వంత ఇల్లు లేని వారు,రేషన్ కార్డు లేని వారు 10 సంవత్సరాల కాలంలో చాలావరకు పేరుకుపోయారు 2023 సంవత్సరం చివరలో రాష్ట్రంలో ఎన్నికలు జరగడం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఈ తరుణంలో రేవంత్ రెడ్డి సీఎం గా ప్రమాణస్వీకారం చేసిన సభా వేదికపై మాట్లాడుతూ ఇది కొందరి ప్రభుత్వం కాదు అందరి ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని ప్రకటించడం జరిగింది.ప్రభుత్వం ఏర్పడిన రెండు మాసాలలో రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ఆ కార్యక్రమంలో ఇల్లు మరియు రేషన్ కార్డు లేని వారు నమోదు చేసుకోవాలి అని అనడంతో పది సంవత్సరాలు అట్టి పథకాలకు నోచుకోని కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు.దరఖాస్తు చేసుకుని ఎదురు చూసిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి నుండి తెలంగాణలోని ప్రతి పల్లెలలో ఇల్లు లేనటువంటి వారి సమాచారం సేకరించాలని అధికారులకు తెలపడంతో అట్టి సమాచారం స్వీకరించిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి డేటా పంపడం జరిగింది.అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద భూమి లేనటువంటి ప్రతి పేదవాడికి సంవత్సరానికి 12వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తాము అనడంతో ఆ పథకంతో పేదవారిలో ఎంతో కొంత ఆశలు రేపాయి కానీ 2025 జనవరి 21 నుండి నిర్వహించినటువంటి ప్రజా పాలన గ్రామసభలలో ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు లాంటి ప్రభుత్వ పథకాల లిస్ట్ లో నిజమైన పేదల పేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురై ప్రజా పాలన కార్యక్రమాల సభా స్థలి దగ్గర ఆందోళనలు చేశారు దీనిపై అధికారులు స్పందిస్తూ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని నిజమైన లబ్ధిదారులు ఎప్పుడైనా నమోదు చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు ఈ ప్రకటనతో శాంతించని ప్రజలు ఎన్ని ప్రభుత్వాలు మారినా కానీ మా పేదల బ్రతుకులు ఎప్పుడు మారవని రాజకీయ నాయకులు ప్రతి పేదవాడిని ఓటు బ్యాంకు గా చూస్తారే కానీ పేదల బ్రతుకులు మార్చలని ఏ ఒక్క నాయకుడికి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పై స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాల కోసం దీనంగా ఎదురు చూస్తున్న పేదలను పట్టించుకోవాలని పలువురు కోరుకుంటున్నారు



# దానం స్వరం మారుస్తున్నారా...



**హైదరాబాద్, జనవరి 25,** గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ లో ఎమ్మెల్యే దానం తీరు చర్చనీయాంశంగా మారింది. నేతలంతా ఓ దారిలో ఉంటే? దానం రూట్ మాత్రం సెపరేట్ అన్నట్లుగా ఉంది. ప్రధానంగా కూల్చివేతల విషయాన్ని వ్యతిరేకిస్తున్నారు. బతుకొచ్చిన వాళ్లపై దౌర్జన్యం చేస్తారా..? అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.'దానం నాగేందర్'? గ్రేటర్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయన? కొద్దిరోజులకే కాంగ్రెస్ లో చేరారు. అంతేకాదు? పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండగా?. కొద్దిరోజులుగా ఆయనవ్యవహరిస్తున్న తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో చర్చనీయాంశంగా మారింది.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. గతంలో ఆ పార్టీ తరపున పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన? మంత్రిగా కూడా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మంత్రి అయ్యారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన దానం నాగేందర్?.. బీఆర్ఎస్ పార్టీలో చేరారుబీఆర్ఎస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ 2018 ఎన్నికల్లో టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిపై 28,402 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత పార్టీలో కీలకంగా మారారు. అంతేకాకుండా? 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరపున విక్టరీ కొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై 22,010 ఓట్ల తేడాతో నెగ్గారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా? బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కు కు తెరలేపింది. దీంతో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్? కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. అంతేకాకుండా? ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓడిపోయారు.బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన దానం నాగేందర్? కారు పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో ఫైర్ అవుతూ వచ్చారు. అసలు ఆ పార్టీలో కనీసం గౌరవం ఉండదంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇక అసెంబ్లీ వేదికగా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పరుషపదజాలం ఉపయోగించి వార్నింగ్ కూడా ఇచ్చారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.గత కొద్దిరోజులుగా దానం నాగేందర్ తీరు గ్రేటర్ కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత? హైదరాబాద్ లోని చెరువులు, నాలాలను రక్షించటమే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. సీఎం రేవంత్ ఆలోచనలతో ఏర్పాటైన హైడ్రాను? ప్రభుత్వంలోని కీలక నేతలంతా స్వాగతిస్తూ వచ్చారు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే దానం తీరు సెపరేట్ గా ఉందనే చెప్పొచ్చు. ఆయన నియోజకవర్గ పరిధిలో జరిగిన హైడ్రా కూల్చివేతలను దానం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పనులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటూ కూడా హితవు పలికే ప్రయత్నం చేశారుతాజాగా చింతల్ బస్తీలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్?లు ఆక్రమణలను తొలగించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దానం? అక్కడికి చేరుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పర్మిషన్ లేకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నిబంధనల మేరకే కూల్చివేతలు చేస్తున్నట్లు అయితే? ముందుగా ఓల్డ్ సిటీ నుంచి ప్రారంభించాలంటూ హితవు పలికారు. అక్కడ కూల్చివేతలు చేసిన తర్వాత? తన నియోజకవర్గానికి రావాలంటూ కామెంట్స్ చేశారు.తాను హైదరాబాద్ వాడినే ఇక్కడ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనంటూ దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. కూల్చివేతల విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానని? అప్పటివరకు ఆపాలని కోరారు.నిజానికి నగరంలో హైడ్రాతో పాటు జీహెచ్ఎంసీ కూల్చివేతల విషయంలో దానం నాగేందర్ చాలా సీరియస్ గా స్పందిస్తున్నారు. అధికారులను తీవ్రస్థాయిలో మందలిస్తున్నారు. కూల్చివేతల నిర్ణయం సరికాదని? ఇలాంటి వాటితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తున్నారు.కొద్దిరోజుల కిందట ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫార్ములా ఈరేస్ కేసుపై స్పందించారు. ఫార్ములా ఈరేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ అరెస్ట్ అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ కూడా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫార్ములా ఈరేస్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో? ఎమ్మెల్యే దానం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారాయనే చర్చ కూడా వినిపించింది.మొత్తంగా అధికారపక్షంలో ఉన్న దానం నాగేందర్ తీరుపై ఆ పార్టీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నాయనే చెబుతున్నారు. ఎమ్మెల్యే దానం తీరు స్వపక్షంలో విపక్షంలా ఉందనే గుసగసులు కూడా వినిపిస్తున్నాయి?!

# ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ మౌనం...



త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటు బీజేపీ ఈ సీటుపై కన్నేసింది. కానీ బీఆర్ఎస్ మాత్రం మౌనంగా ఉంది. పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో నేతలు అయోమయంలో ఉన్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. మూడో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత వరంగల్– నల్గొండ– ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. దాంట్లోనూ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో.. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ ఎమ్మెల్సీ ఎన్నిక తెరపైకి వచ్చింది. దీనిపైనా కేసీఆర్ ఎటూ తేల్చడం లేదు. పోటీ చేయబోతున్నామని గానీ.. చేయడం లేదని గానీ చెప్పడం లేదుఅటు బీజేపీ, కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి. ఒక్క బీఆర్ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ.. అధినేత నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో.. సైలెంట్‌గా ఉంటున్నారు. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూకడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ పార్టీలో జరుగుతోంది.అయితే.. ఈ ఎన్నికల ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థలపై ఎన్నికలపై పడుతుందనే చర్చ బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపి.. ఆశించిన ఫలితాలు రావని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్టు నేతలు చెబుతున్నారు. కానీ.. అసలు పోటీ చేయకపోతే అస్త్ర సన్యాసం చేసినట్టు అవుతుందని కేసీఆర్ వద్ద కొందరు నేతలు అన్నట్టు తెలిసింది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని.. బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచినా పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదు. అభివృద్ధి కోసమంటూ అధికార పార్టీలో చాలామంది చేరతారు. ఇవన్నీ తెలిసినా కేసీఆర్ ఈ ఎన్నికపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని కారు పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని కేటీఆర్ గట్టిగా చెప్పారు. కానీ ఈ ఎన్నికపై ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే.. బీఆర్ఎస్ పట్టు ప్రజల్లో ఎలా ఉందో తెలుస్తుంది. పోటీ చేయకపోతే బీఆర్ఎస్ భయపడిందని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తారు. అప్పుడు క్యాడర్‌లో నమ్మకం సన్నగిల్లుతుంది. ఇది పార్టీకి మరింత ప్రమాదం.ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు.. పోటీ చేయాలని మెజార్టీ నేతలు కేసీఆర్ వద్ద అన్నట్టు తెలిసింది. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తే.. శ్రేణుల్లో ఊపు వస్తుంది. మరింత గట్టి ఫైట్ చేయొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోతే.. లోపం ఎక్కడుందో సరిచేసుకునే అవకాశం ఉంటుందని నేతలు అన్నట్టు తెలిసింది. అయినా కేసీఆర్ మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చూడాలి మరి గులాబీ దళపతి ఏ నిర్ణయం తీసుకుంటారో.